కథ


# జీవన్ముక్తి

- డా॥ పేట శ్రీనివాసులు రెడ్డి

రాత్రిపది గంటలైంది. న్యూస్ కోసం టీ.వీ. పెట్టాను. అయినా మనసు స్నేహితుల వైపుకు వెళ్తోంది. అసలే ఇంట్లో మా ఆవిడ, పిల్లలు లేరు. వేసవి సెలవులని పిల్లల్ని తీసుకుని బెంగుళూరులో వున్న వాళ్ల పిన్నిమ్మింటికి వెళ్లింది. నేను టీ.వీ.ని ఆఫ్ చేసేసి, ఇంటికి తాళం వేసి మోటారు బైకెక్కి సూరావాడి కోసం వెళ్లాను. సూరావాడు, నేను ఒకటో తరగతి నుండి క్లాస్‌మేట్స్. వీడిపేరేంది ఇలాగుంది? అనుకుంటున్నారా? సూరావాడి అసలు పేరు సూరా నారద. మేం చిన్నప్పటి నుండి పుల్లలు పెట్టే కలహాల నారదుడని ఎగతాళి చేస్తుంటే తట్టుకోలేకుండా వాడు సూరా నరేంద్రగా పేరు మార్చుకున్నాడు. మాకు ఏమీ తోచనప్పుడు ఖాళీ చిక్కినప్పుడు పెళ్లి కాని సూరావాడి దగ్గరకెళ్లి వాడిని బైక్ మీద కూర్చోబెట్టుకొని మాట్లాడుకుంటూ, వూరంతా రౌండ్ కొట్టి వాడిని వాళ్లింటిదగ్గర దిగబెట్టడం మాకు అలవాటు.

సూరావాడిని ఎక్కించుకొని నేరుగా దొడ్డాపురం వీధికెళ్లి పాదిరి ద్వారకనాథ్ ఇంటి బెల్ మోగించాం. పాదిరి మిద్దెపై నుండే కిటికీ లో నుండి తలబైటకు పెట్టి "బా! భోం చేస్తుండాను.... అయిపో యింది... పెరుగన్నం తింటున్నా...వచ్చేస్తా..." అంటూ తల వెనక్కు తీసేసుకున్నాడు.

గంట తర్వాత కిదికి దిగొచ్చి మా ఇద్దరి చేతుల్లో చెరో అరటిపండు పెట్టాడు. సూరావాడికి ఇవ్వడమే తరువాయి, మేక నమిలినట్లు అరటిపండు నమిలి, తొక్కను ఇసిరి నేలకేసి కొట్టాడు. బైక్‌లో నేన్కు, నా వెనుక సూరావాడు. వాడి వెనుక పాదిరి. బైక్ ముందుకు కదిలింది. అప్పుడు సమయం సరిగ్గా పదకొండు గంటలు. పాదిరి ద్వారకనాథ్ కూడా మాకు చిన్ననాటి మిత్రుడు కాకపోయినా ఆత్మీయ మిత్రుడు. మేము మాత్రమే ఆయనను పాదిరి అని అంటాం. అయితే తిరుపతిలోని ఆయన మిత్రులంతా 'ఆదిశ్రీ' అనే పేరుతోనే పిలుస్తారు. ఎందుకంటే ఆయనకు 'ఆదిశ్రీ' పేరు మీద స్టేషనరీ, ప్రింటింగ్ ప్రెస్ ఉండేది. అలా ఆయన ఆదిశ్రీ అయిపోయాడు. ప్రింటింగ్ ప్రెస్, స్టేషనరీలో అంతగా లాభాలు రావడం లేదని కొందరి మిత్రులతోకలిసి తిరుపతికి 14 కిలో మీటర్ల దూరంలో కాయంపేట గ్రామం సమీపంలోని కొండ



పక్కనుండే మూతపడ్డ కంకర క్వారీని తీసుకొన్నాడు. క్వారీకి కావలసిన యంత్రాలు కొనుగోళ్లు, మరమత్తులతో బిజీ అయి పోయాడు. స్థానికంగా కూలీలు దొరక్క పోయేసరికి బీహారు నుండి ఏభైమంది కూలీలను తీసుకొచ్చి, అక్కడే షెడ్లు వేసి వారికి అన్ని వసతుల్ని కల్పించాడు. ఇదీ పాదిరి వారి కథ.

మేం ముగ్గురం కలిస్తే వెంటనే వెళ్లేది ఎస్వీ యూనివర్సిటీ క్వార్టర్సులోని రెడ్ బిల్డింగ్స్‌కు. అక్కడ ప్రెస్ మేనేజర్ సోమశేఖర్ సార్ ఇంటికెళ్తాం. ఆయన ఇంటి ముందు విశాలంగా ఉండే ఖాళీ స్థలంలో వేసిన రాతి బండలతిన్నెలపై కూర్చుంటాం. మా అలికిడి కి ఆయన ఎంత రాత్రైనా బయకొస్తాడు. మామూలు ప్రకారం గానే మేము తిరుపతి తాజా రాజకీయాలు మాట్లాడుకోవడం మొదలుపెట్టాం.

ఇంతకీ క్వారీలో దొంగలు పడ్డ కథను ఒదిలేసి ఈ కథలన్నీ ఏంటంటారా? అసలు కథ ఇక్కడే మొదలౌతుంది.

మేం నలుగురం మాటల్లో పడి గంట కావొచ్చింది. అంటే సరిగ్గా రాత్రి 12 గంటలైంది. పాదిరికి ఒకటే నిద్రగా ఉంది. మాట్లాడుతున్నప్పుడే తూగుతున్నాడు.

"ఏంయా! ఒకటే తూగుతాండావే ఎంతైనా నువ్వు అదృష్ట వంతుడివి పిలిస్తే నిద్ర పలుకుతుంది. మేం బెడ్డు మీద పడుకొని అటు ఇటు దొర్లినా నిద్ర ఎప్పుడో కాని రాదు" అన్నాను నేను.

లేదబ్బా తెల్లారు జామున నాలుగ్గంటలకే నిద్రలేసి ఐదు గంటలకంతా క్వారీ కాడుండాలి. లోకపోతే పనోళ్లు పనిచేయరు. ఎండాకాలంగదా పొద్దెక్కిందంటే ఎండకు తట్టుకోలేరు. ఈ రోజుకింక చాలు ఇక పోదామా" అన్నాడు పాదిరి.

"సరే పోదాంపద" అని అనుకుంటూ బైక్ దగ్గరకెళ్లాం. పాదిరి సెల్‌ఫోన్ మోగింది.

"ఏందబ్బా ఈయాళ కాడ క్వారీ కాడ్నుంచి ఫోన్ వచ్చిందే" అంటూ ఆన్ చేశాడు.

అవతల బీహారోళ్లు హిందీలో ఏదో మాట్లాడుతున్నారు. పాదిరి మాట్లాడేదాన్ని బట్టి క్వా ్వ ర్గో ప్రాంతంలో దొంగలు టార్చ్‌లైటు వేసు కొని సంచరిస్తున్నట్లు తెలిసింది.


"నేను వెంటనే బయలుదేరి వస్తున్నాను. మీరు రెడీగా ఉండండి" అంటూ వాళ్లను పాదిరి అప్రమత్తం చేశాడు.

"బా! అర్జంటుగా క్వారీ కాడికి పోవాలి. పదండి పోతాం" అన్నాడు పాదిరి. అప్పుడు సమయం రాత్రి 12 గం॥ల 10 నిమిషాలు.

నాకు ఇంట్లో ఎవరూ లేరు కాబట్టి నేను మారు మాట్లాడలేదు. పైగా స్నేహితుడు ఆపదలో ఉన్నప్పుడు ముందుం డాలన్నదే నా పాలసి. పాదిరి కూడా అలాంటివాడే. అయితే మా సూరావాడికి మాత్రం ఇలాంటివి నచ్చవు. వాడు తిండికి ముందు, రచ్చకు వెనుక పాలసీని కలిగినవాడు. దానివల్ల మా దగ్గర ముఖ్యంగా నా దగ్గర తిట్లు తింటుంటాడు. అందుకు పొంతన లేని సమాధానాలు చెప్తుంటాడు.

"మాది రాజకీయ కుటుంబం, మేం అందరితో బాగుండాలి" అని ఊదరగొడ్తుంటాడు. అయితే కౌన్సిలర్ ఎన్నికల్లో ఒకటికి రెండుసార్లు నిలబడినా వాళ్లోళ్లు గెలవలేదు.

బైక్ స్టార్ట్ చేశాను. సూరావాడు మౌనంగా నావెనుక కూర్చు న్నాను. వాడి వెనుక పాదిరి కూర్చు న్నాడు. బాలాజీకాలనీ



సెంటర్ వచ్చింది. ఎస్వీ నగర్ సైడు తిరిగేటప్పుడు "ఒరేయ్! బండి ఆపు దిగిపోతాను. మీరు పోయేసి రండి" అని బైక్ దిగేసి వెళ్తాడనుకున్నాను. అయితే ఏ మూడ్‌లో ఉన్నాడో ఏమో? నేనే మని తిడ్తాననుకున్నాడో ఏమో? కిక్కురు మనకుండా బైక్ మీద కూర్చోనే ఉన్నాడు. ఎస్వీనగర్ వరకు స్పీడ్‌గా వెళ్లిపోయాం. అమ్మయ్య సూరావాడు మాతో వస్తున్నాడు. ఒకరు జత కలసినా బలం పెరిగినట్లే కదా? ముత్యాలరెడ్డి పల్లి సర్కిల్ దాటుకొని అన్నమయ్య సర్కిల్ దాటుకొని తిరుచానూరుకు చేరుకున్నాం.

తిరుచారును దాటుకొని స్వర్ణముఖి నది బ్రిడ్జిను సమీపిస్తుండగానే నదిని ఆనుకొని ఉండే స్మశానం మమ్మల్ని ఆహ్వానిస్తున్నట్టు పెద్ద ఇనుపగేట్లు బార్లా తెరుచుకొని ఉన్నాయి. అమావాస్య రోజులు కాబట్టి లోపలండే సమాధుల్లోని ఒక్క సమాధికూడా కనిపించలేదు. స్మశానం ముందు టర్నింగ్ తిరిగి చీకటిని చీల్చుకుంటూ బైక్ లైటు ముందుకు దూసుకు పోతోంది. ద్వారక అక్కడ్నుండి మళ్లీ బీహారోళ్లతో సెల్‌ఫోన్ కనెక్షన్లోకి వచ్చేశాడు. అక్కడ ఎంతమంది తిరగుతున్నారు. ఎటువైపు వెళ్తున్నారు? వంటి ప్రశ్నలను సంధిస్తూ సమాచారం తెలుసుకుంటున్నాడు. సూరావాడు నోరు మెదిపితే ఒట్టు.

బైక్ ఎంత వేగంతో వెళ్తోందో, అంతేవేగంతో ఆలోచనలు నన్ను చుట్టుముట్టాయి. "అసలు ఈ దొంగలు ఎవరు? స్థానికులా? అంత రాష్ట్ర ముతానా? ఇతర రాష్ట్రాల వారా?... ఏ దొంగతనానికి వచ్చుంటారు? అక్కడుండే వాళ్లను దోచుకోవడం కోసమా? మిషన్ లను, మీటర్లను, వైర్లను దొంగలించడం కోసమా? కరుడు కట్టిన హంతకులా? క్వారీలో ఉపయోగించే జెలిటిన్ స్టిక్స్ కోసం వచ్చిన టెర్రరిస్టులా? ఏమో?"

బైక్ ఎంత వేగంతో వెళ్తోందో, అంతేవేగంతో ఆలోచనలు నన్ను చుట్టుముట్టాయి. "అసలు ఈ దొంగలు ఎవరు? స్థానికులా? అంత రాష్ట్ర ముతానా? ఇతర రాష్ట్రాల వారా?... ఏ దొంగతనానికి వచ్చుంటారు? అక్కడుండే వాళ్లను దోచుకోవడం కోసమా? మిషన్ లను, మీటర్లను, వైర్లను దొంగలించడం కోసమా? కరుడు కట్టిన హంతకులా? క్వారీలో ఉపయోగించే జెలిటిన్ స్టిక్స్ కోసం వచ్చిన టెర్రరిస్టులా? ఏమో?"

బైక్ పాడిపేట, బ్రాహ్మణపట్టు, కాయంపేట దాటి మిట్టిక్కి చెరువు కట్ట మీదుండే రోడ్డుపైన వెళ్తోంది. చెరువు కట్టను ఆనుకొని వుండే కట్టకింద కాయంలో మా చిరకాల మిత్రుడు కేశవ ఉన్నాడు. వాడిని లేపుదామనుకుంటే వేళగాని వేళ. టైం కూడా లేదు. కట్టమీద పోతామంటే విమానంలో పోయినట్లుంది. ఈ రోడ్డు చెన్నైకి వెళ్లడానికి చాలా దగ్గర దారి కాబట్టి టి.టి.డి. వాళ్లు ఈ మధ్యనే రోడ్డును వెడల్పు చేసి డబుల్ రోడ్డు వేశారు. కట్టదిగి కొంతదూరం పోతూనే "బా! బండాపు" అన్నాడు పాదిరి. బైకు ఆపాను. తారురోడ్డునుండి సన్నని మట్టి రోడ్డు మీదకు బైక్‌ను ముందుకురికించాను. ఏభై అడుగులు పోతూనే "బండిని ఇక్కడే పార్క్ చేసి పోదాం" అన్నాడు పాదిరి.

సూరావాడికి, నాకు తారు రోడ్డుకు ఉత్తరం వైపుండే 'కట్టకింద కాయం' పంట పొలాలు, బావులు అన్నీ మాకు తెలుసు. మా స్నేహితుడు కేశవుని కోసం వచ్చి వాళ్ల భూముల్లోని టెంకాయ నీళ్లు తాగి, బావుల్లో మునిగే వాళ్లం. నేను జానపద గేయాల మీద పరిశోధన చేసేటప్పుడు ఈ చుట్టుపక్కల వూళ్లన్నింటినీ కలయ దిరిగాను. అయితే రోడ్డుకు దక్షిణం వైపుండే భూములు అటవీ ప్రాంతం కిందకి వస్తాయి. రాళ్లు రప్పలు, ఎగుడు దిగుడు చౌడు నేలలు, గుబురు పొదలు అలాగే తిన్నగా 3 కి.మీ. వెళ్తే రాతి గుట్టలు వస్తాయి. సరిగ్గా నెల కిందట పాదిరి ఇలాగే రాత్రిపూట నన్ను తీసుకొచ్చాడు. నాతోపాటు చెన్నై స్నేహితుడు రాఘవరావొచ్చాడు. ఇండికా కారులో కంకర తేలిన రోడ్డు మీద పెద్ద చుట్టు తిరిగొచ్చాం. ఆదారి చాలా దూరం కాబట్టి ఈ సారి షార్ట్‌కట్‌ను పాదిరి ఎంచుకొన్నాడు.

బైక్‌ను నిలిపాను ఒక్కొక్కరు దిగారు. బండిని ఆపు చేసే సమయంలో "రేయ్! రేయ్! కుక్కలు అడ్డంగా పరుగెత్తి పోతున్నాయ్ చూడు" అన్నాడు సూరావాడు. బైక్ హెడ్ లైట్ వెలుతుర్లో ఆ రెండింటిని కుక్కలు కావు నక్కలని వాటి తోకలను బట్టి నిర్ధారించాము. బైక్‌ను సైడుగా పార్క్ చేసి నడుచుకుంటూ అడ్డదారిలో క్వారీ దిశకేసి బయలుదేరాం.

సూరాకు, నాకు ఆదారెటు పోతుందో కూడా తెలియదు. పాదిరి మూతపడిపోయి ఉన్న క్వారీని మళ్లీ లీజుకు తీసుకున్నప్పటి నుండి ఎటుపోతే ఏమొస్తుందో ఆయనకు బాగా తెలుసు. మేమిద్దరం పాదిరిని గుడ్డిగా అనుసరిస్తున్నాం.ప్రెస్ మేనేజర్ సోమశేఖర్ ఇంటి నుండి తెచ్చిన చిన్న టార్చిలైటును వేసుకుని పాదిరి వడివడిగా అడుగులేసుకుంటూ, వర్షపు నీళ్లు నిలిచిన గుంతలను హైజంప్, లంగ్ జంప్‌లను చేసుకొంటూ వెళ్తున్నాడు. మేమూ అతన్ని అనుసరిస్తున్నాం. కన్ను పొడుచుకున్నా కానరాని కటిక చీకటి. నేను ఎందుకైనా మంచిదని నా సెల్‌ఫోన్ ఉండే చిన్న టార్చ్‌లైట్‌ను ఆన్ చేసుకొని నేలను చూసి నడుస్తున్నాను. మా ఇద్దరి మధ్య సూరావాడు.

"ఏంబా! ఇదేం పెద్ద అడవిగాదు, పెద్ద మానుల్లేవు. నక్కలెందుకు తిరుగుతుండాయి యిక్కడ?" అని పాదిరిని ప్రశ్నించాడు సూరా.

"బా! మనం బైక్‌ను శ్మశానం ఆనుకొనే పార్క్ చేశాం. నిన్ననే ఒక పీనుగను తెచ్చి అక్కడ పూడ్చి పెట్నారు. బహుశా దాని కోసమే నక్కలొచ్చుంటాయేమో?"

నాకు కనపడలేదుకాని సూరావాడికి మొహం మాడి పోయుంటుంది. వాడికి దెయ్యాల భయంకన్నా సెంటిమెంట్ ఎక్కువ. శ్మశానంలో కాలుబెడితే ఇంటికెళ్లి స్నానం చేయాలి. బట్టలు నాన బెట్టాలి. అంతరాత్రిపూట ఇంటికెళ్లి పిశాచంలాగా స్నానంచేసి, బట్టలు నానబెడ్తే వాళ్లింట్లో సవాలక్ష ప్రశ్నలు వేసి వాడ్ని వేధిస్తారు. స్నానం చేస్తే ఒక బాధ. చేయకపోతే ఇంకో బాధ. వాడికి ఒళ్లు మండిపోతోంది. అది నాకు తెలుసు.

ఇక నా భయం విషయానికొస్తారా...నేను చిన్నప్పటి నుండి మా బంధువులు ఎవరు చనిపోయినా చెప్పాపెట్ట కుండా నా కన్నా నాలుగేళ్ల పెద్దైన మా మేనమామను జతచేసుకొని అందరికన్నా వెనుకాల నడుచుకుంటూ శ్మశానానికి వెళ్లేవాడ్ని. మా నాయన, పెదనాయనలకు కోపం వచ్చినా కొట్టేవాళ్లుకారు. ఇక జూనియర్ కాలేజీలో మాకు పాఠాలుచెప్పిన నాస్తిక గురువు బోధనల వల్ల నాకు దెయ్యాలు, భూతాల మీద నమ్మకం పోయింది. అయితే మా నాస్తిక గురువు మాత్రం దోసె తిరగేసినట్టు నేడు టి.టి.డి. లో భక్తి పాఠాలు బోధిస్తున్నాడు.

ఎగుడు, దిగుడు, మిట్ట, పల్లాలు దాటుకుంటూ, పడిలేస్తూ డొంక దారుల్లో నడుస్తున్నప్పుడు ఉన్నట్లుండి పాదిరి సడన్‌గా నిలిచి టార్చిలైటును చుట్టు పక్కల వేసి పరికించి చూసేవాడు. ఒక వేళ కాపలాగా ఉండే దొంగలు దారికాచి మమ్మల్ని అటకాయిస్తారేమోనని. అప్పుడు మాకు గుండె ఝుల్లు మనేది. దూరంగా నక్కల కూతలు...కప్పల బెక బెకలు, గుడ్ల గూబల వింత శబ్దాలు...కటిక చీకటి మమ్మల్ని ఉక్కిరి బిక్కిరి చేశాయి. మామ

గ్గురిలో ఎవరి చేతుల్లోనూ ఆయుధం లేదు. కానున్నది కాకమానదు, రానున్నది రాకమానదని తెగించేశాం.

క్వారీకీ కాంపౌండ్ వాల్‌గానీ, ఫెన్సింగ్ కానీ లేదా?" అడిగాడు సూరా.

ఈ రాతి గుట్ట, చుట్టూ ఉండే స్థలం ప్రభుత్వానిది. దీనికి కాంపౌండ్ వాల్, ఫెన్సింగ్‌ల జోలికెళ్తే లక్షలు కుమ్మరించాలి. అదయ్యే పనికాదు. ఇప్పటికే కోటిరూపాయలు పైగానే పెట్టుబడి పెట్టాం. స్టార్టర్లు, నేల మీదుండే కేబుల్ వైర్లే లక్షల విలువ చేస్తాయి. నేలమీదపరచుండే వైరును కత్తిరించుకొని పోయి ఏ దొంగ చేతికిచ్చినా మీటరుకు రెండొందలిస్తారు. ఇక స్టార్టర్లను ఇప్పుకొని నెత్తిన పెట్టుకొని పోతే, మేం నెత్తిన గుద్దేసుకోవాల్సిందే" అని పాదిరి ఆవేశంగా తన ఆవేదనను వ్యక్తం చేశాడు.

మొత్తానికీ చీకట్లో క్వారీ దగ్గరకు వెళ్లిపోయాం. పాదిరి సెల్‌ఫోన్లో బీహారోడికి అందరినీ కర్రలు, ఇనుపరాడలను తీసుకొని షెడ్‌లో నుండి బయటకు రమ్మన్నాడు. ఫోన్ ఆన్‌లోనే పెట్టి ఒక చేత్తో చెవుదగ్గర పెట్టుకున్నాడు.

"ఏంబా! క్వారీ ముందైనా ఒక ఫ్లడ్ లైట్ వేసుండాలి కదా? ఇంత చీకటిగా పెట్టుకున్నావేంది? షెడ్డులో వెలిగే గుడ్డిలైట్ ఏం సరిపోతుంది?" అన్నాను నేను.

అవును వెయ్యాలి. తొందర్లో వేయిస్తా"నన్నాడు పాదిరి. బీహారోళ్లు కర్రలు చేతబట్టుకొని నల్లని చింత మొద్దుల్లా షర్టుల్లేకుండా లుంగీ, నిక్కర్లతో మాముందొచ్చి నిలబడ్డారు.

"పద పద...ఎక్కడున్నారు దొంగలు? "అని హిందీలో పాదిరి వాళ్లనడిగాడు. వాళ్లు ప్రస్తుతం గుట్ట చివర తచ్చాడుతున్నారని చెప్పారు.

"వాళ్లు ఎంత మంది?"

"నలుగురుంటారు"

పాదిరి వాళ్లతో మాట్లాడుతూ నడుస్తున్నాడు.

"ఓరేయ్! ఈ బీహారోళ్లు రాళ్లు కొట్టి కొట్టి మొద్దుబారి యమకింకరుల్లా ఉన్నారు. వీళ్లు మనల్నే ఎగాదిగా చూస్తున్నారు. మనల్ని కూడా ఏసెయ్ బోతార్రా" అంటూ నాతో జోక్ చేశాడు సూరా.

మా వెనకాల ముగ్గురు బీహారోళ్లు తరుముకొని వస్తున్నట్లు వస్తున్నారు.

మొత్తానికి టార్చిలైటు అప్పుడప్పుడు వెలిగి ఆరిపోతున్న గుట్ట చివరికెళ్లాం. అందరూ నడుస్తుంటే మిలటరీ వాళ్లు పోతున్నట్లు చెప్పులు శబ్దం చేస్తున్నాయి...

తెల్లటి పెద్ద బండ మీద ఒకడు నిలబడుకొని అస్పష్టంగా కనిపిస్తున్నాడు. అందరూ బండను చుట్టు ముట్టాం. వాళ్లలో ఇద్దరు పడుకొని ఉన్నారు.

"ఏయ్! ఎవుర్యా మీరు?" అన్నాడు పాదిరి. అందరూ కర్రలను గట్టిగా పట్టుకొని ముందుకురికేటట్లున్నారు.

"ఏం నా! మేం యానోదోళ్లమన్నా ఏట కొచ్చుండాం" క్షణం ఆలస్యం చేయకుండా పరిస్థితిని అర్థం చేసుకొని వణికిపోతూ సమాధానం చెప్పాడు. వెంటనే వాడిచేతిలోని టార్చ్‌లైట్ వెలిగింది.

వాళ్ల సమాధానంతో మేం వెనక్కు తగ్గాం. అయితే బీహారోళ్లు రాజాజ్ఞ కోసం యుద్ధ భూమిలో నిలుచున్న సైనికుల్లా ఉన్నారు. పడుకొని ఉన్న ఇద్దరు లేచి నిలబడ్డారు.



అన్నా! మేం దొంగలంకాదు. నిజంగానే కుందేళ్ల ఏట కొచ్చినాం. మాది మెయిన్ రోడ్డు పక్కనుండే యానాదుల కాలనీ అని ఒకడు చెప్పాడు.

బీహారోళ్లు వాళ్లను చెక్ చేశారు. మారణాయుధాలు ఏమీ దొరకలేదు. చేతిలో బారెడు కట్టె, భుజానికి వేలాడదీస్తున్న కారుబ్యాటరీ, దానికి ఒక 'కిర్‌ర్‌ర్' మనే హారన్, గనుల్లో పనిచేసే కార్మికుడిలా నెత్తిన అమర్చుకొన్న టార్చ్‌లైట్. వాళ్లు దొంగలు కాదని, నిజంగానే వేటగాళ్లని బాగా నమ్మకం కలిగింది.

ఈ రాతి గుట్ట, చుట్టూ ఉండే స్థలం ప్రభుత్వానిది. దీనికి కాంపౌండ్ వాల్, ఫెన్సింగ్‌ల జోలికెళ్తే లక్షలు కుమ్మరించాలి. అదయ్యే పనికాదు. ఇప్పటికీ కోటిరూపాయలు పైగానే పెట్టుబడి పెట్టాం. స్టార్టర్లు, నేల మీదుండే కేబుల్ వైర్లే లక్షల విలువ చేస్తాయి. నేలమీదపరచుండే వైరును కత్తిరించుకొని పోయి ఏ దొంగ చేతికిచ్చినా మీటరుకు రెండొందలిస్తారు.

మీకు మంచి కాలం, మీరు క్వారీ చుట్టూ కుందేళ్ల కోసం వెతుకుతుంటే బీహారోళ్లు మాకు ఫోన్ చేశారు కాబట్టి సరిపోయింది. లేక పోయుంటే మీరు మాట్లాడేది వాళ్లకు తెలియదు, వాళ్లు మాట్లాడేది మీకు అర్థంకాకుండా...మిమ్మల్ని దొంగలనుకొని పిచ్చ కొట్టుడు కొట్టేసుండేవాళ్లు...మీరు బతుకుంటే కదా ఆస్పత్రికి తీసుకొని పోయుండేది" అన్నాను నేను.

నిజమే సార్ మీర్జెప్పింది. దేవుని దయవల్ల, మీరు రావడం వల్ల మేం బతికిపోయాం. మేం మామూలుగా చీకటి పడ్డాక కుందేళ్ల ఏట కొస్తుంటాం. ఈ రోజు బాగా లేటై పోయింది. సల్లగా ఉంటే బండ మీద పడుకొని నిద్రపోయాం. వీడొకడు మేలుకోనుండాడు" అంటూ గిజగిజ వణికిపోయారు.


"సారీ! మేం ఈ కోరీ పెట్టక ముందునుండే ఇక్కడ ఏటాడే వాళ్లం. ఇంతకు ముందుండే వోసారు కూడా మమ్మల్నే మనే వాడు కాదు. ఇంక మాకు బుద్దొచ్చింది సార్. ఇంక మీరు చెప్పినా ఈ పక్కరాము" అన్నాడు ఇంకో వేటగాడు.

బీహారోళ్లనంతా పడుకోమనిచెప్పి పంపించేసి, మాకు తోడుగా ఈ ముగ్గురు వేటగాళ్లను తీసుకొని మెయిన్ రోడ్డుకేసి నడక ప్రారంభించాం.

"ఏంయా! కుందేళ్లను ఎట్లా వేటాడుతారు?" అడిగాను నేను.

"ఏముంది సార్! చీకటి పడ్డాక

→ తరువాయి 39వ పేజీలో



అధికారిక గణాంకాల ప్రకారం ఇక్కడి జనాభా 141,927,297 మంది.

**10. జపాన్** – జూన్ 1, 2010 నాటికి జపాన్ స్టాటిస్టిక్ బ్యూరో వారందించిన అధికారిక గణాంకాల ప్రకారం ఇక్కడ 127,380,000 మంది ఉన్నట్టు తేలింది.

**11. మెక్సికో** – ఐ.ఎన్.ఇ.జి.ఐ, నేషనల్ పాప్యులేషన్ స్టాటిస్టిక్స్ ఆఫ్ మెక్సికో జులై 1, 2010 నాడు సంయుక్తంగా జరిపిన జనాభా లెక్కల ప్రకారం 108,396,211 మంది ఉన్నారు. ప్రపంచ జనాభాలో సుమారుగా 1.58 శాతం.

**12. ఫిలిప్పిన్స్** – నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ మీడియం ప్రొజక్షన్ వారు అందించిన జనాభా లెక్కల ప్రకారం 94,013,200 మంది ఉన్నారు. ప్రపంచ జనాభాలో ఇది 1.37% ఉంటుంది.

**13. వియత్నాం** – ఇక్కడ జనాభా 85,789,573 అంటే ప్రపంచ జనాభాలో వీరు 1.25 శాతంగా ఉన్నారు.

**14. జర్మనీ** – జనవరి 1, 2010 నాడు యూరో స్టేట్ వారు అందించిన జనాభా లెక్కల ప్రకారం 81,757,600 మంది ఉన్నారు. ఇది ప్రపంచ జనాభాలో 1.19 శాతం.

**15. ఇథియోపియా** – జులై 2008 నాడు ఇథియోపియా సెంట్రల్ స్టాటిస్టిక్స్ ఏజన్సీ వారందించిన లెక్కల ప్రకారం ఇక్కడ జనాభా 79,221,000 మంది. ప్రపంచ జనాభాతో పోలిస్తే ఇది 1.16 శాతం.

**16. ఈజిప్ట్** – ఈజిప్షియన్ పాపులేషన్ వారి జనాభా గణాంకాల ప్రకారం ఇక్కడ జనాభా 78,720,000. ఇది ప్రపంచ జనాభాలో 1.15 శాతం ఉంది.

**17. ఇరాన్** – యునైటెడ్ నేషన్స్ లెక్కల ప్రకారం ఇక్కడ జనాభా 74,196,000. ప్రపంచ జనాభాతో పోలిస్తే ఇది 1.08%.

**18. టర్కీ** – 31, డిశంబర్ 2009 టర్కిష్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ వారందించిన నాటి లెక్కల ప్రకారం ఇక్కడ జనాభా 72,561,312. ప్రపంచ జనాభాలో వీరిది 1.06% ఉంటుంది.

**19. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో** – ప్రపంచ జనాభాలో 0.96%గా నమోదైన ఈ దేశ జనాభా 66,020,000గా ఉన్నట్టు యునైటెడ్ నేషన్స్ ప్రకటించింది.

**20. ఫ్రాన్స్** – ఐ.ఎన్.ఎస్.ఇ.ఇ వారి అంచనాల ప్రకారం జనవరి 1, 2010 నాటికి ఇక్కడ జనసాంద్రత 65,447,374. ఇది ప్రపంచ జనాభాతో పోలిస్తే కేవలం 0.95% మాత్రమే.

*మొత్తం మీద ప్రపంచ జనాభా సుమారుగా 6.8 బిలియన్లు ఉంటుందని అంచనా. ఇక రానున్న రోజుల్లో అంటే 2050 నాటికి 25 బిలియన్లకి చేరుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని పరిశోధకులు భావిస్తున్నారు. ఇక భావితరాల మనుగడ ఏ రీతిగా ఉంటుందో ఆ భగవంతుడికే తెలియాలి.*

**– వి.వి. సత్య ప్రసాద్**



37వ పేజీ తరువాయి

కారు బ్యాటరీ భుజానికి తగిలించుకొని తలకు లైటు పెట్టుకొని మైదానాల్లోకి, అడవిలోకి పోతాం. బ్యాటరీకి ఆనుకోనుండే హారన్ బటన్ నొక్కుతాం. అది 'కిర్‌ర్‌ర్‌ర్' అని అంటుంటే, కుందేళ్ళు అట్నే నలబడి పోతుంది. లైట్ ఏసుకొని దాని దగ్గరకు పోయ్‌నా అది అట్టా ఇట్టా పోదు. దగ్గరికి పోయ్‌నాక చేతిలో ఉండే కట్టెతో తలమీద ఒక్కటేస్తాం. అంతే ఇంటికి తీసుకొచ్చి తింటాం. లేదంటే తిరుపతోళ్లకు నూరు, నూట ఏభైకి అమ్మేస్తాం. "అన్నాడొక్కడు.

ఈ రోజు ఏమైనా దొరికిందా? అడిగాను నేను ఈ దినం గాలి ఎక్కువగా ఉంది సారూ! హారనేస్తే కుందేళ్లకు ఇనబడవు. గాలి వల్ల కూడా కుందేళ్లు బయటకు రావు అందుకని ఏటలో ఏమీ దొరకలేదు" అని బదులిచ్చాడు ఒక వేటగాడు.

వేట విషయాలు మాట్లాడుకుంటూ మా బైక్ దగ్గర కొచ్చాం. బైక్ ఎక్కాం. వాళ్లు పాపం కృతజ్ఞతగా మా వైపు చూస్తూ వీడ్కో లు పలుకుతున్నారు.

ఇంతో రయ్‌మంటూ వచ్చి ఒక జీపు మాపక్కన ఆగింది. అది పోలీసుల జీపు.

"ఎవరు మీరు ఎక్కడ్నుంచి వస్తున్నారు?" అని ఎస్.ఐ. అడి గాడు.

"నేను ప్రొఫెసర్, ఆయన క్వారీ ఓనర్, వీడు ఫ్రెండ్" అని అడిగాడు.

"అయితే వీళ్లెవరు" అదేగొంతు ప్రశ్న.

"వీళ్లు వేటగాళ్లు" అన్నాను నేను.

"మీరంతా వేటకొచ్చారన్నమాట"

జరిగిన సంగతి చెప్పాం.

వెనక సీట్లో కూర్చొనున్న కానిస్టేబుల్ "సార్! ఈ కాలం వేటాడ్డం ఫ్యాషనైపోయింది. పెద్ద పెద్ద వాళ్లే వేటకొచ్చేది. సల్మాన్ ఖాన్ కూడా పెద్ద హీరోనే వేటకురాలేదా?" అంటూ వాళ్ల ఎస్.ఐ. కి చెప్పాడు.

"ఏమో వీళ్లు దొంగలెందుకు కాకూడదు?" అంటూ మరో పోలీసు వంత కలిపాడు.

నేను ఐడెంటిటీ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ చూపించాను. వెనకాల ఇంకో కానిస్టేబుల్ సొణుగుతూనే ఉన్నాడు. పాదిరిగా తిన్నగా వెనక్కి వెళ్లి ఒక పోలీసు చేతిలో ఏదో పెట్టాడు.

"సార్! ఈ సారోళ్లంతా నాకు తెలిసినోళ్లే సార్! మనం ఇంక పోవచ్చు సార్!" అని సిగ్నల్ ఇచ్చినట్లు మాట్లాడాడు. వెంటనే జీపు ముందుకు దూసుకు పోయింది. మేం బతుకు జీవుడా అని బైక్ ఎక్కి కట్టమీదకొచ్చి "దొంగల్ని పట్టడానికొచ్చి దొంగలమై పోయినందుకు నవ్వాలో ఏడవాలో అర్థంకాక!... ఒకరు నవ్వితే, మరొకరు ఏడ్చాం. ●